www.prajasakti.com
ప్రజాశక్తి
బుధవారం 24 డిసెంబర్ 2025
5
వైఎస్ఆర్

కార్పొరేషన్‌లో స్టాండింగ్ కమిటీ సమావేశం

ప్రజాశక్తి - కడప అర్బన్

నగరపాలక సంస్థ స్టాండింగ్ కమిటీ సమావేశం మేయర్ ఛాంబర్‌లో కమిటీ సభ్యులు చెన్నయ్య, మల్లికార్జున, నాగమణి, గుత్తి రెడ్డి అంకమ్మ, అజమాతుల్లా అధ్యక్షతన స్టాండింగ్ కమిటీ సమావేశం నిర్వహించారు. మేయర్ పాక సురేష్ కుమార్, డిప్యూటీ మేయర్ నిత్యానంద రెడ్డి అజెండాలో పొందుపరిచిన అంశాలపై చర్చించారు. పలు నిర్ణయాలు చేసి అమలు చేయాలని నగర పాలకసంస్థ కమిషనర్ మనోజ్ రెడ్డి కి సూచించారు. సమావేశంలో అడిషనల్ కమిషనర్ రాకేష్ చంద్ర, డిప్యూటీ కమిషనర్ రాంబాబు, ఎస్ ఈ చెన్నకేశవ రెడ్డి, సి పి శైలజా, సెక్రెటరీ నరసా రెడ్డి, ఎంహెచ్ఓ రమేష్, ఎంఆలు ధనలక్ష్మి, విజయ్ కుమార్ రెడ్డి, ఆర్ఓలు కన్నయ్య, రాజా శేఖర్, మేనేజర్ భాస్కర్ గౌడ్, డిఇలుదిల్దార్, మణిగోపాల్‌రెడ్డి, కిరణ్ కుమార్, సుధాకర్ నాయక్, బాల మల్లేష్, కృష్ణ కుమార్, ఏఇలు ప్రతాప్ రెడ్డి, భువన్, నాగార్జున, రవీంద్ర, సీఎంఎం రాజేశ్వరి పాల్గొన్నారు.

మహిళా సాధికారతకు చక్కటి వేదిక ఆర్తీ విలేజ్

- కలెక్టర్ డాక్టర్ శ్రీధర్ చెరుకూరి

కలెక్టర్‌కు ఆర్తీ హోం గురించి వివరిస్తున్న వ్యవస్థాపకురాలు

ప్రజాశక్తి-కడప అర్బన్

మహిళా సాధికారత సాధనకు, బాలికల విద్యా, నైపుణ్య సామర్థ్యాల పెంపునకు చక్కటి వేదికగా నిలిచిన ఆర్తి ఫౌండేషన్ సేవలు ప్రశంసనీయం అని కలెక్టర్ డాక్టర్ శ్రీదర్ చెరుకూరి తెలిపారు. విజయ్ ఫౌండేషన్ ట్రస్ట్ ద్వారా బాలికలకు, మహిళలకు విశిష్ట సేవలు అందిస్తున్న ఆర్తీహోమ్ ప్రాంగణాన్ని మంగళవారం కలెక్టర్ సందర్శించి హోమ్ పనితీరును పరిశీలించారు. ఈ సందర్భంగా సంస్థ వ్యవస్థాపకురాలు పుచ్చలపల్లి సంధ్యా సంస్థ స్థాపన నుంచి ఇప్పటి వరకు ఆర్తీ ఫౌండేషన్ ప్రగతిని కలెక్టర్‌కు వివరించారు. ఆర్తీ విలేజ్‌లోని ప్రతి విభాగాన్ని సందర్శించి వారి సేవలను, పనితీరును ప్రశంసించారు. ఆర్తి విలేజ్‌లో ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన స్మార్ట్ కిచెన్‌ను సందర్శించి వంటకాల తయారీని పరిశీలించారు. అనంతరం సంస్థలో పనిచేసే సిబ్బందిని, అక్కడ ఆశ్రయం పొందుతున్న విద్యార్థులను పరామర్శించి పలకరించారు. అలాగే బాగోగులు, విద్య, ఇతర విషయాలను, వారి ప్రగతిని అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆర్తీ హోమ్ ద్వారా మరోలోని 10 ఎకరాల స్థలంలో నిర్వహిస్తున్న విద్యా యువత అభివృద్ధి కార్యక్రమాలకు సంబంధించి నిర్వాహకులు ప్రభుత్వ యంత్రాంగం తరపు మద్దతును కోరారు. అందుకు తమ తరపు నుంచి పూర్తి సహాయ సహకారాలు అందిస్తామని కలెక్టర్ తెలిపారు. కార్యక్రమంలో కలెక్టర్ కడప తహశీల్దార్ నారాయణ రెడ్డి, ఆర్తీహోం కార్యదర్శి దుర్గా కుమారి, డాక్టర్ శ్రీనివాసులు రెడ్డి, ఆపో్ రిజిస్ట్రీ ఎండి ప్రసాద్, సిబ్బంది పాల్గొన్నారు.

స్మార్ట్ కిచెన్ పనులు పరిశీలిస్తున్న కలెక్టర్

స్మార్ట్ కిచెన్ నిర్మాణ పనులను పరిశీలించిన కలెక్టర్

ప్రజాశక్తి-ఖాజీపేట/చెన్నూరు : చెన్నూరు, ఖాజీపేట పర్యటనలో భాగంగా మంగళవారం మధ్యాహ్నం కొండపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, ఖాజీపేట ఏపీ మోడల్ స్కూల్ ప్రాంగణంలో నూతనంగా నిర్మిస్తున్న సెంట్రలైజ్డ్ స్మార్ట్ కిచెన్ నిర్మాణ పనులను మంగళవారం కలెక్టర్ డాక్టర్ శ్రీధర్ చెరుకూరి పరిశీలించారు. ప్రస్తుతం నిర్వహణలో ఉన్న డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజనం నిర్వాహణకు సంబంధించి కిచెన్ షెడ్ నిర్మాణ పనులు చేపడుతున్న ఇంజనీరింగ్ అధికారులకు మోడల్ కిచెన్ షెడ్ నిర్మాణ పనులపై పలు సూచనలు ఇచ్చారు. ఆయా పాఠశాలల ప్రాంగణంలో కిచెన్ షెడ్ పరిసర ప్రాంతాలను పరిశీలించారు. ఆయన వెంట సెంట్రలైజ్డ్ స్మార్ట్ కిచెన్ నోడల్ అధికారి జోయల్ విజయ్ కుమార్, పిఆర్‌ఎస్ మద్దన్న, పిఆర్, ఎస్ఎస్ఎ, సంబంధిత ఇంజనీరింగ్ అధికారులు, చెన్నూరు, ఖాజీపేట తహశీల్దార్లు సరస్వతి, రమణమ్మ, ఎంపిడిఒలు హరినాథ్, వెంకట రమణ పాల్గొన్నారు.

కలిసికట్టుగా పనిచేస్తే విజయం మనదే

- మాజీ సిఎం వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి

ప్రజాశక్తి పులివెందుల టౌన్

కలిసికట్టుగా పనిచేస్తే విజయం మనదేనని, ప్రజాబలం మన వైపే ఉందని, కూటమి నాయకులు పెట్టే ప్రలోభాలకు తలవొగ్గొద్దని మాజీ ముఖ్యమంత్రి వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి అన్నారు. మూడు రోజుల పర్యటనలో భాగంగా మంగళవారం బెంగళూరు నుంచి పులివెందులకు వచ్చిన జగన్‌కు కడప ఎంపీ వై.ఎస్.అవినాష్‌రెడ్డి, మాజీ డిప్యూటీ సిఎం అంజాద్‌బాషా, మైదుకూరు, ప్రొద్దుటూరు మాజీ ఎమ్మెల్యేలు శెట్టిపల్లె రఘురామిరెడ్డి, రాచమల్లు శివప్రసాద్‌రెడ్డి, పులివెందుల మున్సిపల్ చైర్మన్ వరప్రసాద్, వైస్ చైర్మన్ మనోహర్‌రెడ్డితోపాటు పలువురు వైసిపి నాయకులు స్వాగతం పలికారు. అనంతరం స్థానిక వైసిపి కార్యాలయంలో నిర్వహించిన ప్రజాదర్బార్‌లో జిల్లాలోని ముఖ్య నేతలు, ప్రజల నుంచి వినతులు స్వయంగా స్వీకరించారు. ప్రతి ఒక్కరితోనూ ఆత్మీయంగా పలకరిస్తూ, కష్టసుఖాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జగన్ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం సార్వత్రిక ఎన్నికల్లో ప్రజలకు అనేక హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిందని తెలిపారు. కూటమి ప్రభుత్వం ఇచ్చిన వాగ్దానాలు తుంగలో తొక్కిందని ఆరోపించారు. కూటమి ప్రభుత్వం వచ్చినప్పుడు నుంచి అభివృద్ధి నిలిచిపోయిందని తెలిపారు. అరాచకాలు, దందాలు ఎక్కువ య్యాయన్నారు. మూడు సంవత్సరాలు ఓపిక పట్టండి మన ప్రభుత్వం వస్తుందని తెలిపారు. జీవిత కడప నూతన మేయర్‌గా ఎన్నికైన పాకా సురేష్‌ని కండువా కప్పి ఘనంగా సన్మానించారు. ఎన్నో ఆటుపోట్లను ఎదుర్కొని సమిష్టిగా పనిచేయడం వల్లే మేయర్ స్థానాన్ని నిలబెట్టుకున్నామన్నారు. ప్రతి ఎన్నికల్లో సమిష్టిగా పోరాడాలని ఆయన వైసిపి శ్రేణులకు పిలుపునిచ్చారు. కార్యక్రమంలో బద్వేల్, రాజంపేట ఎమ్మెల్యేలు సుధా, ఆకేపాటి అమర్‌నాథ్‌రెడ్డి, కమలాపురం, రైల్వేకోడూరు మాజీ ఎమ్మెల్యేలు పి.రవీంద్రనాథ్‌రెడ్డి, కొరముట్ల శ్రీనివాసులు, బద్వేల్ ఇన్‌చార్జి డిసి.గోవిందరెడ్డి పాల్గొన్నారు.

ప్రజలకు అభివాదం చేస్తున్న జగన్

నేడు ముందస్తు క్రిస్మస్ వేడుకల్లో పాల్గొన్న జగన్ : ముందస్తు క్రిస్మస్ వేడుకల్లో వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి బుధవారం పాల్గొన్నారు. ఇడుపులపాయలోని ప్రార్థన మందిరంలో కుటుంబ సభ్యులతో కలిసి పాల్గొని ప్రత్యేక ప్రార్థనలు నిర్వహిస్తారు. ఈ కార్యక్రమంలో జిల్లాలోని ముఖ్య నేతలు పాల్గొని వచ్చే స్థానిక ఎన్నికల గురించి, జిల్లాలో జరుగుతున్న రాజకీయాలపై చర్చించనున్నారు.

రెగ్యులర్ అధికారులను నియమించాలి : డివైఎఫ్ఐ

ప్రజాశక్తి - కడప అర్బన్

జిల్లాలో ప్రధానంగా యువత, నిరుద్యోగులకు సంబంధించిన శాఖల్లో ఇన్‌ఛార్జులతో కాలం గడుపుతున్నారని తక్షణమే ఆయా శాఖలకు రెగ్యులర్ అధికారులను నియమించాలని డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు ముడియం చిన్ని, వీరజాల శివకుమార్ డిమాండ్ చేశారు. మంగళవారం జిల్లా కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జిల్లాలో నిరుద్యోగ యువతకు సంబంధించిన శాఖలు ఇన్‌ఛార్జి పాలన సాగిస్తున్నారని తద్వారా అధికారులను నిరుద్యోగులు కలవాలంటే అందుబాటులో లేని పరిస్థితి నెలకొందని పేర్కొన్నారు. ముఖ్యంగా ఎస్‌సి కార్పొరేషన్ కార్యాలయం అధికారి రెగ్యులర్ అయితే డిఆర్‌డిఎ ఇన్‌ఛార్జిగా పాలన సాగిస్తూ ఉన్నారని చెప్పారు. ఉపాధి కార్యాలయం అధికారి పరిస్థితి అదేనని పేర్కొన్నారు. రెగ్యులర్ ఉపాధి కార్యాలయం అయితే పర్యాటక శాఖలో ఇన్‌ఛార్జులు ఉన్నారన్నారు. సమస్య తెలుపుకోవడానికి కార్యాలయానికి వస్తే క్యాంపులలో ఉన్నట్లు సమాధానం ఇస్తున్నారని చెప్పారు. ప్రభుత్వం ఇప్పటికైనా ఇన్‌ఛార్జులను గాక రెగ్యులర్ అధికారులను కేటాయించాలని కోరారు. సమావేశంలో నగర కార్యదర్శి విజయ్, నగర నాయకులు శ్రీకాంత్ పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న డివైఎఫ్ఐ నాయకులు

వినియోగదారులకు హక్కులపై అవగాహన అవసరం

- వినియోగదారుల ఫోరం అధ్యక్షులు జి.ఎం.బి.మురళీకృష్ణ

మాట్లాడుతున్న జి.ఎం.బి.మురళీకృష్ణ

ప్రజాశక్తి - కడప

వినియోగదారులు తమ హక్కులు బాధ్యతలపై పూర్తి అవగాహన కలిగి ఉండాలని వినియోగదారుల ఫోరం అధ్యక్షులు జిఎంబి మురళీకృష్ణ, జిల్లా పౌర సరఫరాల అధికారి రఘురాం సూచించారు. కడప ప్రభుత్వ పురుషుల కళాశాల (స్వయం ప్రతిపత్తి)లో వినియోగదారుల హక్కులపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమాన్ని కళాశాల వాణిజ్య విభాగానికి చెందిన కన్స్యూమర్ క్లబ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి కొనుగోలులో బిల్లు తప్పనిసరిగా తీసుకోవడం, నాణ్యత లేని వస్తువులపై ఫిర్యాదు చేయడం, అవసరమైతే వినియోగదారుల ఫోరంను ఆశ్రయించడం ద్వారా మోసాలకు గురికాకుండా రక్షించుకోవచ్చని తెలిపారు. వినియోగదారుల చట్టాలు సామాన్య ప్రజలకు న్యాయం చేకూర్చేందుకు ఎంతోఉపయోగపడుతున్నాయని అన్నారు. పౌర సరఫరాల శాఖ ద్వారా అమలు చేస్తున్న ప్రభుత్వ పథకాలు, నిత్యావసర వస్తువుల పంపిణీ విధానం, ధరల నియంత్రణ వంటి అంశాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. ప్రజలు తమ హక్కులను తెలుసుకుని అప్రమత్తంగా ఉంటేనే వినియోగదారుల రక్షణ సాధ్యమవుతుందని తెలిపారు. కార్యక్రమానికి కళాశాల ఉప ప్రిన్సిపల్ డాక్టర్ ఎం. రమేష్ మాట్లాడుతూ విద్యార్థులు వినియోగదారుల చైతన్యాన్ని పెంపొందించుకుని సమాజంలో బాధ్యతాయుతమైన పౌరులుగా ఎదగాలని ఆకాంక్షించారు. వాణిజ్య విభాగ అధ్యాపకులు డాక్టర్ మధుసూదన, డాక్టర్ కృష్ణవేణి, డాక్టర్ ఎ.నాగరాజు, రెడ్డి బాషా, శివరాం ఇతర అధ్యాపకులు విద్యార్థులు పాల్గొన్నారు.

సస్పెన్షన్ ఉత్తర్వును రద్దు చేయాలని వినతి

ప్రజాశక్తి-కడప అర్బన్ : రాష్ట్రంలో 104 ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాలని 104 రాష్ట్ర ప్రధాన కార్యదర్శికి సస్పెన్షన్ లెటర్ ఇవ్వడం దుర్మార్గమని, వెంటనే లెటర్‌ను రద్దు చేయాలని సిఐటియు జిల్లా అధ్యక్షులు, ఆంధ్రప్రదేశ్ 104 ఎంఎంయూ ఎంప్లాయిస్ యూనియన్ జిల్లా గౌరవ అధ్యక్షులు కామనూరు శ్రీనివాసులురెడ్డి డిమాండ్ చేశారు. మంగళవారం సిఐటియు జిల్లా కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 104 ఉద్యోగులకు భవ్య యాజమాన్యం తగ్గించిన జీతాలు పూర్తిస్థాయిలో అమలు చేయాలని పేర్కొన్నారు. 104 ఉద్యోగులకు గతంలో ఇచ్చిన విధంగానే సంవత్సరానికి 15 క్యాజువల్ లీవ్స్ ఇవ్వాలని, పూర్తిస్థాయిలో 104 వాహనాలలో బఫర్ ఉద్యోగులను తీసుకోవాలని తెలిపారు. భవ్య యాజమాన్యం 7 నెలలు పూర్తయినా ఇప్పటివరకు ప్లే స్లిప్పులు, నియామక పత్రాలు, ఐడి కార్డులు పూర్తిస్థాయిలో ఇవ్వాలేదని చెప్పారు. అరబిందో యాజమాన్యం బకాయిలను పూర్తిస్థాయిలో ఇప్పించి ఉద్యోగులకు న్యాయం చేయవలసిన బాధ్యత ప్రభుత్వంపై ఉందని పేర్కొన్నారు. సమస్యలు పరిష్క రించి ప్రజలకు నాణ్యమైన వైద్యం అందే విధంగా చర్యలు తీసుకో వాలన్నారు. సమావేశంలో సిఐటియు నగర అధ్యక్షులు చంద్రారెడ్డి పాల్గొన్నారు.

భరోసా ఇచ్చేలా సిలబస్ రూపకల్పన

ప్రజాశక్తి - కడప అర్బన్ : ఉద్యోగ, ఉపాధికి భరోసా ఇచ్చేలా నైపుణ్య ఆధారత విద్య అమలు చేయాల్సి ఉందని, ఆ దిశగా సిలబస్ రూప కల్పన చేయాలని యోగి వేమన విశ్వవిద్యాలయం విసి ఆచార్య బెల్లంకొండ రాజశేఖర్ స్పష్టం చేశారు. మంగళవారం రెండు జిల్లాల డిగ్రీ కళాశాలల బోర్డ్ ఆఫ్ స్టడీస్‌లతో ఆయన తన ఛాంబర్‌లో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా విసి మాట్లాడుతూ ఫలిత ఆధారిత విద్య (అవుకం బేస్డ్ ఎడ్యుకేషన్)ను అమలు చేయాలన్నారు. చదివిన చదువుకు తగిన జ్ఞానంతో పాటు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లభిస్తా యన్నారు. డిగ్రీ కోర్సులలో ప్రస్తుత సమాజ అవసరాలను తీర్చే నాణ్యమైన సిలబస్ తీసుకురావాల్సిన అవసరాన్ని గుర్తు చేశారు. సిలబస్‌తో పాటు, ప్రశ్న పత్రాల రూపకల్పన, మూల్యాంకనంలో సరికొత్త మార్పులు అవస రమన్నారు. రాష్ట్రంలోనే వైవీయూ సిలబస్ బాగుందంటూ ఇతర విశ్వవిద్యా లయాలు అనుసరించే గొప్పగా ఉండాలని పేర్కొన్నారు. అందుకు బిఒఎస్ చైర్మన్లు కృషి చేయాలని కోరారు. మార్పులు చేయకపోతే చదివిన చదువులు ఎవరికి ప్రయో జనం కావన్నారు.. ఈ సందర్భంగా బిఒఎస్ చైర్మన్లు వారి అభిప్రాయాలను వ్యక్తం చేశారు. సమావేశంలో కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామి నేషన్స్ ప్రొఫెసర్ కె ఎస్ వి కృష్ణారావు, వివిధ డిగ్రీ సబ్జెక్టుల బిఒఎస్ చైర్మన్లు పాల్గొన్నారు.

వైభవంగా ఐఎంహెచ్ వార్షికోత్సవం

ప్రజాశక్తి- కడప అర్బన్ : ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి ప్రాంగణంలో ఉన్న ఐఎంహెచ్ రెండవ వార్షికోత్సవం మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఐఎంహెచ్ కార్యాలయంలో నిర్వహించిన వేడుకలకు ముఖ్యఅతిథిగా ప్రభుత్వ వైద్య కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్. టి.జమున, ఐఎంహెచ్ పర్యవేక్షకులు డాక్టర్ ఆర్. వెంకట్రాముడు హాజరయ్యారు. కేక్ కట్ కట్ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 2023, డిసెంబర్ 23న కడప కేంద్రంలో ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెంటల్ హెల్త్ ఏర్పాటు చేశారని పేర్కొన్నారు. రెండవ వార్షికోత్సవాన్ని నిర్వహించామని తెలిపారు.ఒపి రోజుకు 140, ఐ పి 84, ఇసిటి వారానికి 30 మంది, ఆర్‌టిఎంఎస్ లు వారానికి పదిమందికి ఇస్తున్నామని చెప్పారు. రెండు సంవత్సరాల నుంచి 84 వేల మందికి ఓపి సేవల అందించామని పేర్కొన్నారు. వైపిపి ఎవలు 4,300 మంది అందుకున్నారని తెలిపారు. ఇసిటిలు 45 వేల మందికి ఇచ్చామని చెప్పారు. ఆర్‌టి ఎంఎస్‌లు 600 మందికి తీసుకున్నట్లు పేర్కొన్నారు. సిబ్బంది తక్కువగా ఉన్న లక్ష్యాలను సాధించామన్నారు. సదరం సర్టిఫికెట్స్ పదివేల వరకు మంజూరు చేశామని చెప్పారు. కార్యక్రమంలో ఎపిఎన్‌జిఒ నగర అధ్యక్షులు చిన్నయ్య, ఐఎంహెచ్ ఫ్యాకల్టీ, నర్సింగ్ సిబ్బంది, పీజీ డాక్టర్లు పాల్గొన్నారు.

వార్షికోత్సవ వేడుకల్లో ప్రిన్సిపల్, సూపరింటెండెంట్, సిబ్బంది.

నేత్ర సంరక్షణలో ఆక్యులోప్లాస్టీ, ఫేషియల్ కీలక పాత్ర

ప్రజాశక్తి - కడప అర్బన్ : నేత్ర సంరక్షణలో ఆక్యులోప్లాస్టీ, ఫేషియల్ కీలక పాత్ర పోషిస్తుందని ఎల్‌వి ప్రసాద్ నేత్ర వైద్య విజ్ఞాన సంస్థ వైద్యులు, కడప క్యాంపస్ హెడ్ కన్సల్టెంట్ ఆక్యులోప్లాస్టి సర్జన్ డాక్టర్ కావ్య బెజ్జంకి తెలిపారు. ఈ మేరకు ఎల్‌వి ప్రసాద్ నేత్ర వైద్యశాల వైఎస్ఆర్ ప్రాంగణంలో ఆక్యులోప్లాస్టీ అండ్ ఫేషియల్ చికిత్సపై వర్క్ షాప్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కంటి రెప్పల లో సంభవించే లోపాలు, కంటి నుంచి నీరు కారటం, కంటి పరిసరాలలోని లోపాలు, దృష్టి పని తీరు, కంటి రూపాన్ని సవరించుటలో ఆక్యులోప్లాస్టి చికిత్స కీలక పాత్రను పోషిస్తుందన్నారు. ఆక్యులోప్లాస్టి కంటి భాగాల నిర్మాణంలోను, కంటి దృశ్య శాస్త్రంలోనూ సంపూర్ణమైన అవగాహన కలిగి ఉంటుందని పేర్కొన్నారు. ఆక్యులోప్లాస్టి, ఫేసియల్ రెండును చికిత్సలో అనుసంధానత కలిగి కంటి లోపాలను సవరిస్తుందన్నారు. ఇటీవల కాలంలో అనేక మంది కనురెప్పలు వాలిపోతున్నాయని, కళ్ళ వెంట నీరు కారుతుదదని, పెరియోక్యులర్ వృద్ధాప్య సమస్యలు, కళ్ళ చుట్టూ వలయాలు ఏర్పడటం వంటి పలురకాల సమస్యలతో నేత్ర వైద్యులను సంప్రదిస్తున్న వారి సంఖ్య గణనీయంగా పెరుగుతుందన్నారు. ఇవి కేవలం కాస్మెటిక్ సమస్యలు మాత్రమే కాదని, వీటి వల్ల దృష్టి లోపం, రెప్పలు ఆర్పుటలో ఇబ్బందులు, నేత్ర బాహ్య సౌందర్యానికి ఆటంకం కలగవచ్చని తెలిపారు. కంటికి సంబంధించి ఎలాటి సమస్యను ఉపేక్షించ కూడదని చెప్పారు. అది చిన్న లోపమైనా కంటి పైన పెద్ద ప్రభావం చూపవచ్చని పేర్కొన్నారు. కంటి దృష్టిని, పరిసరాలను సంరక్షించేందుకు అవసరమైన ప్రక్రియలకు ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. కంటి సహజత్వానికి ఆటంకం కలుగకుండా సంరక్షించుటకు ఎల్.వి. ప్రసాద్ నేత్ర వైద్య శాల లో ఆక్యులోప్లాస్టి చికిత్స అందుబాటులో ఉందని చెప్పారు.

సచివాలయ ఉద్యోగుల సమస్యలను పరిష్కరించండి

ప్రజాశక్తి- కలసపాడు

గ్రామ సచివాలయాల్లో పనిచేస్తున్న ఉద్యోగుల సమస్యను పరిష్కరించాలని యునైటెడ్ వెల్ఫేర్ గవర్నమెంట్ ఎంప్లాయిస్ అసోసియేషన్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ పొట్టేటి సిద్దేశ్వర రెడ్డి పేర్కొన్నారు. మంగళవారం కలసపాడు డిప్యూటీ ఎంపిడిఒ మురళీమోహన్‌ను సచివాలయ ఉద్యోగులు కలిసి వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగా సిద్దేశ్వర రెడ్డి మాట్లాడుతూ సచివాలయ సిబ్బంది వివిధ రకాల సర్వేలు, బిఎల్‌ఒల విధులు, డిపార్ట్మెంట్ విధులతో మానసిక ఒత్తిడి గురి అవుతున్నారని చెప్పారు. ఉద్యోగులకు విధుల కేటాయింపు సమన్వయం ఉండేలా చూడాలని విజ్ఞప్తి చేశారు. సెలవు దినాలలో, పండుగ రోజులలో వీలైనంత వరకు సమావేశాలు లేకుండా చూడాలని కోరుకుంటున్నామన్నారు. కార్యక్రమంలో మండల సచివాలయ ఉద్యోగులు రాజేష్, యశ్వంత్ సాయి, ప్రసాద్,నరసింహ, త్రివేణి,లక్ష్మి దేవి,ప్రవీణ్ కుమార్, శ్రీనివాసులు పాల్గొన్నారు.

వైకుంఠ ఏకాదశికి టిటిడి అనుబంధ ఆలయాల్లో ఏర్పాట్లు

ప్రజాశక్తి-ఒంటిమిట్ట

ఈనెల 30న వైకుంఠ ఏకాదశి సందర్భంగా టిటిడి అనుబంధ ఆలయాల్లో భక్తుల సౌకర్యార్థం విస్తృతంగా ఏర్పాట్లు చేస్తున్నారు. అన్ని ఆలయాల్లో ప్రత్యేక క్యూలైన్లు, చలువ పందిళ్లు, రంగవల్లులు తీర్చిదిద్ది వివిధ రకాల పుష్పాలతో అందంగా అలంకరించనున్నారు. ఒంటిమిట కోదండరామస్వామి ఆలయంలో ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించనున్నారు. ఇందులో భాగంగా తెల్లవారుజామున 1.35 గంటలకు ఉత్తర ద్వారా దర్శనం కల్పించనున్నారు. ఉదయం 8.30 గంటలకు స్వామివారు గరుడవాహనంపై విహరించి భక్తులను అనుగ్రహించనున్నారు. సాయంత్రం 4.30 నుండి 6 గంటల వరకు అధ్యయనోత్సవాలు నిర్వహించారు.

ఘనంగా నేషనల్ ఫార్మర్స్‌డే సెలబ్రేషన్స్

ప్రజాశక్తి - కడప అర్బన్

హౌసింగ్ బోర్డ్ కాలనీలో ఉన్న నారాయణ స్కూల్‌లో ప్రిన్సిపల్ గీత ఆధ్వర్యంలో నేషనల్ ఫార్మర్స్ డే సెలబ్రేషన్స్ ఘనంగా నిర్వహించారు. చిన్నారులు రైతు, రైతు కూలీల వేషధారణలో అలరించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ మాట్లాడుతూ దేశంలో రైతులు బాగుంటేనే దేశం ప్రశాంతంగా ఉంటుందన్నారు. పిల్లలకు వ్యవసాయం గురించి అవగాహన కల్పించడమే ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశమని చెప్పారు. జై జవాన్ జై కిసాన్ అంటూ నినాదాలు చేయించారు. కార్యక్రమంలో విద్యార్థులు, స్కూల్ టీచర్స్ పాల్గొన్నారు.

సాంకేతిక పరిజ్ఞానం

పెంపొందించుకోవాలి : ఎస్‌పి

ప్రజాశక్తి - కడప అర్బన్



మాట్లాడుతున్న ఎస్‌పి

పోలీస్ సిబ్బంది ఎప్పటికప్పుడూ సాంకేతిక నైపుణ్యం పెంపొందించుకుంటూ మరింత సమర్థవంతంగా విధులు నిర్వర్తించాలని ఎస్‌పి షెల్కే నచికేత్ విశ్వనాథ్ పేర్కొన్నారు. మంగళవారం నగరంలోని 'పెన్నార్' పోలీస్ కాన్ఫరెన్స్ హాలులో పోలీస్ సిబ్బందికి ఐటి ఆధారిత అప్లికేషన్ల నైపుణ్యాల పెంపొందించే రిఫ్రెషర్ కోర్స్ ప్రారంభ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై దిశానిర్దేశం చేశారు. సిసిటిఎన్‌ఎస్, సిడిఆర్ ఎనాలిసిస్, టవర్ డంప్ ఎనాలిసిస్, ఎ.పి-కాప్స్, ఈ-సాక్ష్య, తదితర సాంకేతికపరమైన దర్యాప్తు నైపుణ్యాలపై పట్టు సాధించాలన్నారు. ఎన్‌సిఆర్‌పి పోర్టల్, మీ సేవా పోర్టల్, పిజిఆర్‌ఎస్ పోర్టల్‌లలో ఫిర్యాదుల సత్వర పరిష్కారానికి వేగవంతంగా చర్యలు తీసుకునేలా నైపుణ్యం పెంపొందించుకోవాలని ఎస్‌పి సూచించారు. పూర్తి స్థాయిలో టెక్నికల్ స్కిల్స్ సాధించేవరకూ ప్రత్యేక శ్రద్ధతో కోర్స్ నేర్చుకోవాలన్నారు. నేర్చుకునే క్రమంలో సందేహాలుంటే మళ్ళీ అడిగి తెలుసు కోవాలన్నారు. వృత్తిపరమైన సమస్యలుంటే తనదృష్టికి తీసుకురావాలని తెలిపారు. సమావేశంలో సైబర్ క్రైమ్ ఇన్‌స్పెక్టర్ ఎ.మధుమల్లేశ్వర రెడ్డి, ఐ.టి కోర్ టీమ్, జిల్లాలోని వివిధ పోలీస్ స్టేషన్ల సిబ్బంది పాల్గొన్నారు.

రికార్డులు పరిశీలిస్తున్న డిఎస్‌పి

పోలీసుస్టేషన్‌లో డిఎస్‌పి తనిఖీలు

ప్రజాశక్తి-చింతకొమ్మదిన్నె

స్థానిక చింతకొమ్మదిన్నె పోలీస్‌స్టేషన్‌ను డిఎస్‌పి వెంకటేశ్వర్లు మంగళవారంతనిఖీ చేశారు. పలు రికార్డులను పరిశీలించారు. రికార్డులను సక్రమమైన రీతిలో భద్రపరిచి, పక్కాగా మెయింటైన్ చేయాలని సూచించారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ వివిధ రకాల కారణాలతో స్టేషన్‌కు వచ్చే బాధితుల పట్ల గౌరవప్రదంగా మాట్లాడి వారి సమస్యలను సావధానంగా విని తగిన పరిష్కారం చూపే విధంగా చూడాలని తెలిపారు. కార్యక్రమంలో సిఐ బాల మద్దిలేటి, ఎస్‌ఐ శ్రీనివాసులరెడ్డి, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

ముందస్తు క్రిస్మస్ వేడుకలు

ప్రజాశక్తి - కడప అర్బన్

క్రిస్మస్ వేడుకల్లో కందుల రాజేశ్వరి

యేసు క్రీస్తు బోధనలు మనకు అనుసరణీయం, త్యాగ నిరతి, ప్రేమ, కరుణకు ప్రతిరూపం యేసు క్రీస్తు అని కందుల గ్రూప్ కరస్పాండెంట్ కందుల రాజేశ్వరి అన్నారు. మంగళవారం కెవిఎం మహిళా ఇంజినీరింగ్ కళాశాలలో ముందస్తు క్రిస్మస్ వేడుకలు నిర్వహించారు. అందరికీ క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా రాజేశ్వరి, ప్రిన్సిపల్ డాక్టర్ ఎం.వి. రత్నమ్మ మాట్లాడుతూ యేసు క్రీస్తు పుట్టుక చరిత్రాత్మకమని చెప్పారు. అనంతరం నిర్వహించిన క్రీస్తు పుట్టుక నాటకం అందరినీ అలరించింది. విద్యార్థినులు పాటలు, నృత్యాలు, ప్రసంగాలు ఆకట్టుకున్నాయి. తర్వాత క్రిస్మస్ కేక్ కట్ చేసి అందరికీ పంచి పెట్టారు. కార్యక్రమంలో జాన్ దేవానంద్, సువర్ణ, ఆదిలక్షుమ్మా, అన్ని శాఖల విభాగాధిపతులు,సిబ్బంది పాల్గొన్నారు.

క్రీడాకారిణిని అభినందిస్తున్న మాస్టర్లు

రాష్ట్ర స్థాయి సీనియర్ మహిళల

బాక్సింగ్‌లో జిల్లాకు కాంస్య పతకాలు

ప్రజాశక్తి - కడప అర్బన్

ఈ నెల 20, 21వ తేదీలలో పిఠాపురం ఆర్‌ఆర్‌బిహెచ్‌ఆర్ ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆవరణలో నిర్వహించిన 9వ స్టేట్ ఉమెన్ బాక్సింగ్ ఛాంపియన్‌షిప్ పోటీలలో జిల్లాకు చెందిన ఆవుల లావణ్య, రజత, ఫాసీహా కమ్రీన్ కాంస్య పతకం సాధించారు. బాక్సింగ్ అసోసియేషన్ ఆఫ్ వైఎస్ఆర్ కడప జిల్లా తరపున మొదటి ప్రయత్నంలోనే రజత కాంస్య పతకాలు సాధించడం కడప జిల్లాకు, బాక్సింగ్ అసోసియేషన్‌కు గర్వకారణంగా ఉందని అధ్యక్షులు కొన్నిపాటి వెంకటేష్ అన్నారు. భవిష్యత్తులో జాతీయస్థాయిలో మరెన్నో పతకాలు సాధించి కడప జిల్లాను బాక్సింగ్‌లో ప్రథమ స్థానంలో ఉంచడమే తమ లక్ష్యమని పేర్కొన్నారు. పతకాలు సాధించిన క్రీడాకారులను కార్యనిర్వహణాధికారి యం.విజయభాస్కర్ రెడ్డి, అస్సోసియేషన్ సభ్యులు షేక్.ఇంతియాజ్, టి. శ్రీనివాసులు, ఆంజనేయులు అభినందించారు. తొలి ప్రయత్నంలోనే 54-57 కిలోల విభాగంలో కాంస్య పతకం ఆవుల లావణ్య, 75-80 కిలోల విభాగంలో రజత, షేక్.ఫాసీహా కమ్రీన్, రజత పతకాలు సాధించారు. ఈ సందర్భంగా ఆవుల లావణ్య మాట్లాడుతూ విజయ భాస్కర్ మాస్టర్ శిక్షణలో మెలకువలు తప్పకుండా పాటించడం, వెంకటేష్ మాస్టర్ ప్రోత్సాహం వల్లనే పతకాలు సాధించడం సులభం అయిందని పేర్కొన్నారు. భవిష్యత్తులో జాతీయస్థాయిలో పతకం సాధించడమే తన లక్ష్యం అని తెలిపారు. క్రీడాకారిణి షేక్.ఫాసీహా కమ్రీన్ మాట్లాడుతూ క్రమశిక్షణతో కూడిన మాస్టర్ శిక్షణ వల్లే తక్కువ సమయంలోనే రాష్ట్రస్థాయిలో పతకం సాధించడం సులభతరమైందని చెప్పారు.

హెడ్ కానిస్టేబుల్ కుటుంబానికి

రూ.2.5 లక్షల ఆర్థిక సాయం

ప్రజాశక్తి - కడప అర్బన్

దువ్వూరు పోలీస్‌స్టేషన్‌లో విధులు నిర్వహిస్తూ ఇటీవల అనారోగ్యంతో మరణించిన హెడ్ కానిస్టేబుల్ ఎన్.రామకృష్ణ కుటుంబానికి ఎస్.పి షెల్కే నచికేత్ విశ్వనాథ్ రూ.2.5 లక్షల ఆర్థిక సాయాన్ని జిల్లా పోలీస్ కార్యాలయంలో మంగళవారం అందజేశారు. పోలీస్ సంక్షేమంలో భాగంగా పోలీసు వితరణ నిధి నుంచి ఈ మొత్తాన్ని పంపిణీ చేశారు. హెడ్ కానిస్టేబుల్ ఎన్.రామకృష్ణ కుమార్తె భావనకు ఎస్‌పి చెక్కును అందజేశారు. ఈ సందర్భంగా కుటుంబ యోగక్షేమాలు విచారించారు. అంకిత భావంతో విధులు నిర్వర్తించే సిబ్బంది మరణించడం బాధాకరమన్నారు. పోలీసు శాఖ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. కార్యక్రమంలో అదనపు ఎస్‌పి కె.ప్రకాష్ బాబు, ఏఓ కె.వి. రమణ, డిపిఓ సూపరింటెండెంట్ శ్రీనివాస్ నాయక్, పోలీస్ అధికారుల సంఘం జిల్లా అధ్యక్షులు దూలం సురేష్, రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఉప్పు శంకర్ పాల్గొన్నారు.

అఖిలభారత రెడ్డి సంఘం జిల్లా కార్యదర్శిగా ప్రహ్లాదరెడ్డి

ప్రజాశక్తి - కలసపాడు

అఖిలభారతరెడ్డి సంఘం జిలా కార్యదర్శిగా మండలంలోని ఎగువ తంబళ్లపల్లె గ్రామానికి చెందిన చంద్రగిరి ప్రహ్లాదరెడ్డిని జిల్లా కార్యదర్శిగా ఎన్నుకున్నారు. బద్వేల్ మండలం తిరువెంగళాపురం గ్రామానికి చెందిన బిజవేముల జగన్మోహన్ రెడ్డిని బద్వేలు నియోజకవర్గ ఉపాధ్యక్షులుగా రాష్ట్ర అధ్యక్షులుగా నారుపల్లె జగన్మోహన్‌రెడ్డి, రాష్ట్ర ఉపాధ్యక్షులుగా నాగేండ్ల. వెంకటసుబ్బారెడ్డిని ఎన్నుకున్నారు. సందర్భంగా ప్రహ్లాద రెడ్డి, జగన్మోహన్ రెడ్డి సంయుక్తంగా మాట్లాడుతూ తమపై నమ్మకంతో అఖిలభారత రెడ్డి సేవా సంఘంలో పదవి బాధ్యతలు అప్పజెప్పి నియమించినందుకు జిల్లా వ్యాప్తంగా సంఘం అభివృద్ధికి కృషి చేస్తామని, నియోజకవర్గంలో అఖిలభారత రెడ్డి సంఘాన్ని బలోపేతం చేస్తామని తెలిపారు

విలేకరులతో మాట్లాడుతున్న వైసిపి నాయకులు

ధాన్యం కొనుగోలు కేంద్రాలతో ప్రయోజనం శూన్యం

ప్రజాశక్తి - ఖాజీపేట

ప్రభుత్వం ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాల వల్ల రైతులకు ఎలాంటి ప్రయోజనం చేకూరడం లేదని, తేమ శాతం పేరుతో ధాన్యాన్ని కొనుగోలు చేయడం లేదని వైసిపి జిల్లా జనరల్ సెక్రెటరీ రఘునాథరెడ్డి, మండల కన్వీనర్ మురళీమోహన్ రెడ్డి, మైదుకూరు నియోజకవర్గ వైసిపి రైతు విభాగ అధ్యక్షులు జి.నాగిరెడ్డి పేర్కొన్నారు. మైదుకూరులోని వైసీపీ కార్యాలయంలో మంగళవారం వారు విలేకరులతో మాట్లాడుతూ.. కేంద్ర ప్రభుత్వం మద్దతు ధర ప్రకటించినా కొనుగోలు కేంద్రాల్లో అమలు కావడం లేదన్నారు. కొనుగోలు కేంద్రాల్లో తేమ పేరుతో రైతులను ఇబ్బందులకు గురి చేస్తున్నారన్నారు. దీంతో ప్రైవేట్ వ్యాపారులకు ధాన్యాన్ని అమ్ముకోవాల్సిన పరిస్థితి ఏర్పడిందని విమర్శించారు. రైతులను దగా చేయడం కూటమి ప్రభుత్వానికే చెల్లిందన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి రైతుల వద్ద ఉన్న ధాన్యాన్ని కొనుగోలు చేయాలని, లేనిపక్షంలో వైసిపి తరుపున రైతు ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు.

దుస్తులు పంపిణీ చేస్తున్న నాగిరెడ్డి కుటుంబ సభ్యులు

వికలాంగులకు దుస్తులు పంపిణీ

ప్రజాశక్తి - పులివెందుల రూరల్

ముసల్‌రెడ్డిపల్లెకు చెందిన దివంగత విశ్రాంత ఉపాధ్యాయులు తొడిమె నాగిరెడ్డి 14వ వర్ధంతిని పురస్కరించుకొని, వారి కుటుంబసభ్యులు వికలాంగులకు దుస్తులు పంపిణీ చేశారు. స్థానిక ముద్దనూరు రోడ్డులోని వికలాంగుల కమ్యూనిటీ భవనంలో మంగళవారం ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఎడి ప్రభాకర్‌రెడ్డి రిటైర్డ్ టీచర్ నాగిరెడ్డి చిత్రపటానికి పూలమాలవేసి ఘన నివాళి అర్పించారు. నాగిరెడ్డి కుటుంబసభ్యులు సమకూర్చిన దుస్తులను 30 మంది వికలాంగులకు అందజేశారు. అనంతరం ఎడి ప్రభాకరరెడ్డిని వికలాంగులు ఘనంగా సత్కరించారు. తమటం చంద్రఓబులరెడ్డి కామసముద్రం గ్రామంలోని మారెమ్మ గుడికి రూ.5,116 విరాళంగా అందించారు. వికలాంగులకు స్వీట్లు, పండ్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో వ్యవసాయశాఖ అధికారి నాగభూషణ్ రెడ్డి, వికలాంగుల నెట్‌వర్క్ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ ఇరికిరెడ్డి రఘునాథరెడ్డి, వైఎస్ జగన్ కార్యాలయ కో-ఆర్డినేటర్ తొడిమె రఘునాథరెడ్డి, నాగిరెడ్డి కుటుంబ సభ్యులు శ్రీదేవి, వాణి, భార్గవ్‌రెడ్డి, శశిధర్‌రెడ్డి, మల్లికార్జునరెడ్డి, భాగ్యమ్మ, జయరామిరెడ్డి, సుబ్బారెడ్డి, రాజా, రాము, శంకరయ్య, పుల్లయ్య, భాస్కర్, రామచంద్రారెడ్డి పాల్గొన్నారు.

పల్లవోలులో ర్యాలీ నిర్వహిస్తున్న తహశీల్దార్, అధికారులు

భూముల రీసర్వేపై అవగాహన

ప్రజాశక్తి - చాపాడు

మండల పరిధిలోని పల్లవోలు రెవెన్యూ పరిధిలో జనవరి 2 నుంచి ప్రభుత్వం చేపట్టనున్న భూముల రీ సర్వే కార్యక్రమంపై మంగళవారం తహశీల్దార్ రమాకుమారి రైతులకు అవగాహన కల్పించారు. భూముల రీ సర్వేకు సంబంధించి ప్రభుత్వం విడుదల చేసిన కరపత్రాలను పంపిణీ చేశారు. రీ సర్వే వివరాలను సచివాలయ నోటీస్ బోర్డులో ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఏపీ ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా రీ సర్వే నిర్వహిస్తోందన్నారు. రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. భూ సర్వే నిర్వహించి ప్రభుత్వమే గుర్తు రాళ్లను ఏర్పాటు చేస్తుందని, సర్వే సిబ్బందికి రైతులు సహకరించాలని సూచించారు. కార్యక్రమంలో రీ సర్వే డిటి నారాయణ స్వామి, మండల సర్వేయర్ నాగభూషణం రెడ్డి, సచివాలయ సర్వేయర్లు, వీఆర్ఏలు, మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ నాయబ్ రసూల్ పాల్గొన్నారు.

నితీష్ చర్య మహిళల ఉనికిపై దాడే

ప్రజాశక్తి - వేంపల్లె

బిహార్ సిఎం నితీష్‌కుమార్ ఇటీవల ఓ కార్యక్రమంలో అనుచిత ప్రవర్తన చూస్తే మహిళల ఉనికిపై దాడే అనిపిస్తుందని వైసిపి యువజన విభాగ జిల్లా ఉపాధ్యక్షులు రహమతుల్లా ఖాన్ తీవ్రంగా ఖండించారు. మంగళవారం వేంపల్లెలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ రాజ్యాంగబద్ధ పదవుల్లో ఉన్న నాయకులు బాధ్యతతో వ్యవహరించాలన్నారు. ప్రజాస్వామ్య విలువలకు విరుద్ధమైన ఇలాంటి ఘటనపై బిహార్ సీఎం ప్రజలకు క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు. నితీష్ కుమార్ ఓ ముస్లిం మహిళ పట్ల బురకా తొలగించిన తీరు యావత్తు ముస్లిం సమాజాన్ని కించపరిచినట్లేనని పేర్కొన్నారు. సమావేశంలో మాజీ వార్డ్ మెంబర్ ఖదిరుల్లా, బాబావలి, రఫీ, షామీర్‌బాషా, షాకీర్ బాషా, రహమతుల్లా, అబ్దుల్లా, ఉసేన్, అబ్దుల్ వహాద్, బాంబే అబ్దుల్లా, బషీర్ పాల్గొన్నారు.

క్రైం కార్నర్

రోడ్డు ప్రమాదంలో వ్యక్తికి తీవ్రగాయాలు

ప్రజాశక్తి - వల్లూరు

కడప - తాడిపత్రి జాతీయ రహదారి కొప్పోలి బస్టాండ్ వద్ద రోడ్డు దాటుతున్న వ్యక్తిని టిప్పర్ ఢీకొనడంతో తీవ్రంగా గాయపడ్డాడు. పోలీసులు అందించిన వివరాల మేరకు.. కమలాపురం వైపు నుంచి కడపకు వెళ్తున్న టిప్పర్ రోడ్డు దాటుతున్న వృద్ధుడ్ని ఢీకొంది. గాయపడిన వ్యక్తి చాపాడు మండలం చియ్యపాడు గ్రామం నరసింహులుగా గుర్తించారు. బంధువుల ఇంటికి వచ్చి తిరిగి వెళుతున్న సమయంలో ప్రమాదం చోటుచేసుకుందని పోలీసులు తెలిపారు. చికిత్స నిమిత్తం నరసింహులును108 ద్వారా కడప రిమ్స్‌కు తరలించారు. బంధువుల ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నామన్నారు.

మట్కా కేసులో 14 మందికి జరిమానా

ప్రజాశక్తి - చాపాడు

మండల పరిధిలోని 14 మంది మట్కారాయుళ్లకు ప్రొద్దుటూరు కోర్టు జరిమానా విధించినట్లు ఎస్ఐ చిన్న పెద్దయ్య తెలిపారు. 2017లో 14 మంది మీద చాపాడు స్టేషన్‌లో మట్కా కేసు నమోదైందన్నారు. ఈ కేసుకు సంబంధించి మంగళవారం ప్రొద్దుటూరు సివిల్ కోర్టు జడ్జి తీర్పు వెలువరించారన్నారు. ఒకొక్కరికి రూ.6,300 జరిమానా విధించారని తెలిపారు. మట్కా, పేకాట వంటి జూదాలకు ప్రజలు దూరంగా ఉండాలని ఎస్ఐ సూచించారు.

ఆశాజనకంగా ఆరుతడి పంటలు

ప్రజాశక్తి - చాపాడు

రబీ సీజన్‌లో ఆరుతడి పంటలు ఆశాజనకంగా ఉన్నాయి. మండల పరిధిలోని పలు గ్రామాలలో వేరుశనగ, మినుము, జొన్న పంటలు సాగులో ఉన్నాయి. ఖరీఫ్‌లో వరి సాగు చేయని రైతులు ఆరుతడి పంటలు వేశారు. ముఖ్యంగా పెన్నా నది పరివాహక గ్రామాలైన టిప్పిరెడ్డిపల్లి, అనంతపురం, రాజుపాలెం, నరహరిపురం, వెదురూరుతోపాటు సిద్దారెడ్డిపల్లి, మొర్రాయపల్లె గ్రామాల పరిధిలో 2 వేల ఎకరాల్లో వేరుశనగ, మినుము పంటలను రైతులు సాగు చేశారు. సాధారణంగా సెప్టెంబర్ నెలలో వేరుశనగ సాగు చేపడతారు. ఈ ఏడాది అక్టోబర్ చివరి వరకు సాగు చేశారు. ఈ ఏడాది మైలవరం నుంచి పెన్నా నదికి నీటిని విడుదల చేయడంతో పంటకు సాగునీటి కొరత లేదని రైతులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. వరుస తుపాన్లతో ప్రారంభంలో సాగు చేసిన ఆరుతడి పంటలు దెబ్బతిన్నాయి. మళ్లీ రెండవ దఫా సాగు చేపట్టాల్సిన పరిస్థితి ఏర్పడింది. ప్రస్తుతం వేరుశనగలో కలుపులు తీస్తూ సత్తువలు చల్లుతున్నారు. రబీ సీజన్‌లో వేరుశనగతో పాటు రైతులు అధికంగా మినుము, మొక్కజొన్న పంటలను కూడా సాగు చేపట్టారు. వెంగన్నగారిపల్లి, చియ్యపాడు గ్రామాల పరిధిలో శనగ పంట రైతులు సాగు చేపట్టారు. మినుము పంట ఈ ఏడాది దిగుబడులు తగ్గే అవకాశం కనిపిస్తోంది. ముందస్తుగా సాగుచేసిన మినుము అధిక వర్షాలకు దెబ్బతింది. జొన్న పంటకు ప్రస్తుతం కంకులు వస్తున్నాయి.

రాజుపాలెం వద్ద సాగులో ఉన్న వేరుశనగ పంట

జొన్న పంట ఆశాజనకంగా ఉంది. ఎకరాకు సాధారణంగా 15 నుంచి 20 క్వింటాళ్ల దిగుబడి వస్తుంది. క్రాసింగ్ జొన్న అయితే 12 క్వింటాళ్ల వరకు దిగుబడి వస్తుంది. ప్రస్తుతం క్వింటా జొన్నల ధర రూ.3 వేల నుంచి రూ.3,500 వరకు ధరలు పలుకుతున్నాయి. జొన్న పంట ఫిబ్రవరి చివరి వారానికి నూర్పిడి పూర్తవుతుంది. మండల పరిధిలో నక్కలదిన్నె, చాపాడు, కుచ్చుపాప, రాజువారిపేట, జడ్డిగారి కొట్టాల, చెంచుపల్లి, చండ్లూరు, మడూరు గ్రామాల పరిధిలో ఆరుతడి పంటలు సాగు చేశారు.

జాతీయ స్థాయి పోటీలకు విద్యార్థుల ఎంపిక

జాతీయ స్థాయికి ఎంపికైన విద్యార్థులతో హెచ్‌ఎం శ్రీనివాసులు రెడ్డి

ప్రజాశక్తి - వేంపల్లె

అంతర్ జిల్లాల 2025-26 సబ్ జూనియర్ గోల్‌షాట్ బాల్ ఛాంపియన్ బాలుర విభాగంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు ప్రతిభ చాటి జాతీయస్థాయి పోటీలకు ఎంపికైనట్లు హెచ్‌ఎం శ్రీనివాసులురెడ్డి పేర్కొన్నారు. మంగళవారం ఛాంపియన్ షిప్ పోటీల్లో గెలుపొందిన విద్యార్థులను ఆయన అభినందించారు. ఈ నెల 20 నుంచి 22వ తేదీ వరకు అనంతపురం జిల్లా గుంతకల్ మాంటిస్సోరి పాఠశాలలో జరిగిన రాష్ట్ర స్థాయి అంతర్ జిల్లాల సబ్ జూనియర్ గోల్‌షాట్ బాల్ పోటీల్లో ప్రతిభ చూపారన్నారు. 9వ తరగతి చదువుతున్న గణేష్, గోపీనాథ్‌రెడ్డి, గురుచరణ్ అనే విద్యార్థులు జాతీయస్థాయి జట్టుకు ఎంపిక కావడం సంతోషంగా ఉందన్నారు. కఠోర సాధన చేస్తే విజయం సాధించేందుకు అవకాశం ఉంటుందనే దానికి ప్రభుత్వ పాఠశాల విద్యార్థులే ఉదాహరణ అన్నారు. ప్రతి విద్యార్థిలో ఏదో ఒక ప్రతిభ దాగుంటుందని, దాన్ని సాధన ద్వారా వాటిని తెలికి తీస్తే గుర్తింపు వస్తుందని వివరించారు. జిల్లా స్థాయి సైన్స్ ఫెయిర్‌లో పాఠశాల విద్యార్థులు తయారుచేసిన ప్రయోగానికి ప్రథమ బహుమతి రావడం సంతోషకరమన్నారు. క్రీడా పోటీల్లో జాతీయ స్థాయికి విద్యార్థులు ఎంపిక కావడం పట్ల ఆ విద్యార్థులను తీర్చి దిద్దిన ఫిజికల్ డైరెక్టర్లులైన నిశాల్ అబ్రహం, ప్రమీల కుమారిని కూడా హెచ్‌ఎం అభినందించారు. చక్కని ఆటతీరుతో ఆయా విభాగాల్లో జరిగే క్రీడా పోటీలలో విజేతలుగా నిలవాలని హెచ్‌ఎం శ్రీనివాసులురెడ్డి ఆకాంక్షించారు.

జీ రామ్ జీ బిల్లును ఉపసంహరించుకోవాలి

ప్రజాశక్తి - జమ్మలమడుగు

సవరణలు చేసిన నూతన ఉపాధి హామీ చట్టాన్ని కేంద్ర ప్రభుత్వం వెంటనే ఉప సంహరించుకోవాలని సిపిఎం నాయకులు డిమాండ్ చేశారు. సిపిఎం ఆధ్వర్యంలో మంగళ వారం గాంధీ విగ్రహం వద్ద మహాత్మ గాంధీ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని కొన సాగిం చాలని, ప్రస్తుతం కేంద్ర ప్రభుత్వం నూత నంగా తెచ్చిన ఉపాధి స్కీంను వెంటనే ఉప సంహ రించుకోవాలని డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ జమ్మల మడుగు సిపిఎం కమిటీ నాయకులు నిరసన తెలిపారు. ఈ సందర్భంగా సిపిఎం కమిటీ సభ్యులు దాసరి విజయ్, ఏ వినయ్ కుమార్ మాట్లాడుతూ కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం నిరంతరం దోపిడీ వర్గాలకు కొమ్ముకాస్తూ శ్రామిక కార్మికులకు, కర్షకులకు తీరని అన్యాయం చేస్తోందన్నారు. కార్యక్రమంలో అబ్రహం, బషీర్, చందు, అరుణ్ పాల్గొన్నారు.

పివి నరసింహారావు ఆర్థిక మాంత్రికుడు

ప్రజాశక్తి - వేంపల్లె : భారత స్వాతంత్ర్య సమరయోధుడు, భారత మాజీ ప్రధాని పివి నరసింహారావు గొప్ప పరిపాలనాదక్షుడు, ఆర్థిక మాంత్రికుడని పిసిసి అధికార ప్రతినిధి తులసిరెడ్డి పేర్కొన్నారు. మంగళవారం వేంపల్లెలో పీవీ వర్ధంతిని కాంగ్రెస్ నాయకులు ఘనంగా నిర్వహించారు.

రైతు నాయకుడు చరణ్ సింగ్ : అసలు సిసలైన రైతు నాయకుడు భారతరత్న, భారత మాజీ ప్రధా ని చౌదరి చరణ్ సింగ్ అని తులసిరెడ్డి పేర్కొ న్నారు. మాజీ ప్రధాని చరణ్ సింగ్ జయంతిని మంగళవారం వేంపల్లెలో కాంగ్రెస్ నాయకులు ఘనంగా నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు డాక్టర్ సుబ్రమణ్యం, వేంపల్లె, చక్రా యపేట, వేముల మండలాల పార్టీ అధ్యక్షులు రామకృష్ణ, రామాంజనేయరెడ్డి, వెంకటేశు, సీని యర్ కాంగ్రెస్ నాయకులు అమ ర్నాథ్‌రెడ్డి, ఉత్తన్న, తోపిరెడ్డి రవీంద్రనాథ్‌రెడ్డి, బండారు వెంకటేశు, వేమయ్య, వేమా రాజా, బద్రి, రాఘ వయ్య, రవి, వినయ్, చిన్నకోట్ల నాగ రాజు, ఐచర్ రమణ, లక్ష్మీనారాయణ, సుబ్బారెడ్డి పాల్గొన్నారు.

50 శాతం రాయితీతో మహిళలకు డ్రైవింగ్ శిక్షణ

ప్రజాశక్తి - వేంపల్లె

వేంపల్లెలోని డ్వాక్రా మహిళలకు 50 శాతం రాయితీతో డ్రైవింగ్ శిక్షణ ఇస్తున్నట్లు వివేక్ డెవలప్‌మెంట్ సొసైటీ అధ్యక్షులు బి.జ్యోతి పేర్కొన్నారు. ఆ మేరకు మంగళవారం స్థానిక వెలుగు ఎపిఎం వెంకటేశ్వర్లుతో జ్యోతి పేర్కొ న్నారు. ప్రస్తుత సమాజంలో ప్రతి ఒక్కరూ డ్రైవిం గ్ నేర్చుకోవాల్సిన అవసరం ఉందన్నారు. తమ సొసైటీ ద్వారా నిరుద్యోగ యువతీ, యువ కులకు ప్రతి సంవత్సరం 30 నుంచి 40 మందికి నామ మాత్రపు డబ్బులతో నెల రోజులపాటు శిక్షణ ఇస్తున్నామన్నారు. కవి డ్యాన్స్ మ్యూజిక్ అకాడమీ సహకారంతో దాదాపు 100 మందికి పైగా కారు డ్రైవింగ్ శిక్షణ ఇచ్చినట్లు తెలిపారు. 15ఏళ్ల పేద విద్యార్థులకు నామ మాత్రపు రుసుంతో కంప్యూటరు శిక్షణ కూడా ఇచ్చినట్లు తెలిపారు. కారు డ్రైవింగ్‌పై అసక్తిగల డ్వాక్రా మహిళలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొనేందుకు అవ గాహన కల్పించాలని ఆమె ఎపిఎంను కోరారు. డ్రైవింగ్ నేర్చుకోవాలనే డ్వాక్రా మహిళాలు జనవరి 5లోగా వేంపల్లె వివేక్ డెవలప్‌మెంట్ సోసైటీలో దరఖాస్తులు అంద జేయాలన్నారు.

సాదాసీదాగా సామాజిక తనిఖీ

ప్రజాశక్తి - ఎర్రగుంట్ల

మహాత్మా గాంధీ గ్రామీణ జాతీయ ఉపాధి హామీ చట్టం 19వ విడత సామాజిక తనిఖీ ప్రజావేదిక కార్యక్రమాన్ని మంగళవారం ఎంపిడిఒ కార్యాలయం వద్ద సాదాసీదాగా నిర్వ హించారు. డ్వామా పీడీ అది శేషారెడ్డి ఆధ్వ ర్యంలో నిర్వహించారు. 2024-2025 ఆర్థిక సంవత్సరంలో పిఆర్, ఉపాధి పనులకు సంబం ధించి ఆయన క్షుణ్ణంగా పరిశీలించారు. పిఆర్‌కు సంబంధించి రూ.4.26 కోట్లతో 112 పనులు, ఉపాధి హామీకి సంబంధించి రూ.3.666కోట్లతో పనులు జరిగినట్లు తెలిపారు. ఎంపిడిఒ వెంకట రమణయ్య, డివిఒ జుబేదా, పిఆర్ ఎఇ వినయ్ కుమార్, ఎస్ఆర్ పి మీరావలి, జేక్యూ కో-ఆర్డి నేటర్ మధుసూదన్, ఎపిఒ గంగాభవాని, సామాజిక తనిఖీ బృందంతోపాటు ఉపాధి హామీ సిబ్బంది, టెక్నికల్ అసిస్టెంట్లు, ఫీల్డ్ అసిస్టెంట్లు, గతంలో పనిచేసిన ఫీల్డ్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

భవిష్యత్ అవసరాలు తీర్చడానికే క్వాంటమ్ టెక్నాలజీ

ప్రజాశక్తి - వేంపల్లె

భవిష్యత్ అవసరాలు తీర్చడానికి క్వాంటమ్ టెక్నాలజీ అవసరమని ముఖ్యమంత్రి చంద్రబాబు తెలిపారు. మంగళవారం మండలంలోని ఇడుపులపాయి ఆర్కేవ్యాలీ ట్రిపుల్‌ఐటి క్యాంపస్‌లో జరిగిన క్వాంటమ్ కంప్యూటర్ వర్క్ షాప్‌లో శిక్షణ పొందిన విద్యార్థులకు సర్టిఫికెట్లు ప్రదాన కార్యక్రమం నిర్వహించారు. ట్రిపుల్‌ఐటి డైరెక్టర్ కుమారస్వామి గుప్తా విద్యార్థులకు సర్టిఫికెట్లు అందజేశారు. ఆన్‌లైన్ ద్వారా ముఖ్యమంత్రి విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ.. టెక్నాలజీ అవసరం కాబట్టి ఆయా విశ్వవిద్యాలయాల్లో ఆన్‌లైన్‌లో విద్యా ర్థులకు క్వాంటంపై శిక్షణ ఇచ్చి నట్లు చెప్పారు. కార్యక్రమానికి డీన్ అకడమిక్స్ రమేష్ కైలాష్, క్వాంటం ఇన్నోవేషన్ సెంటర్ ఇన్ ఛార్జి సుధాకర్ రెడ్డి, క్వాంటం టెక్నాల జీస్ కో-ఆర్డినేటర్ భాస్కరయ్య, విద్యార్థులు పాల్గొన్నారు.

ట్రిపుల్‌ఐటిలో జాతీయ రైతు దినోత్సవ ర్యాలీ

ప్రజాశక్తి - వేంపల్లె

ఇడుపులపాయ ఆర్కేవ్యాలీ ట్రిపుల్ ఐటిలో జాతీయ రైతు దినోత్సవ సందర్భంగా విద్యార్థులు ర్యాలీ నిర్వహించినట్లు డైరెక్టర్ ఏవీఎస్ కుమారస్వామి గుప్తా పేర్కొన్నారు. జాతీయ సామాజిక సేవా సంస్థ 6,8 యూనిట్ అధికారులు డి.కోనప్ప, సత్యానందం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో ట్రిపుల్‌ఐటి గ్రంథాలయ సహాయకుడు అనిల్, ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు పాల్గొన్నారు.

అంగన్వాడీలకు సెల్‌ఫోన్లు అందజేత

ప్రజాశక్తి - బ్రహ్మంగారి మఠం

అంగన్‌వాడీ టీచర్లకు మంగళ వారం ఎంపీపీ వీర నారాయణరెడ్డి, ఎంపీడీవో రామచంద్రారెడ్డి, మండల టిడిపి అధ్యక్షుడు చెన్నుపల్లె సుబ్బారెడ్డి పంపిణీ చేశారు. సిడిపిఒ ముంతాజ్ బేగం, అంగన్వాడీ సూపర్వైజర్ ప్రత్యూష, కానాల మల్లికార్జునరెడ్డి పాల్గొన్నారు.

రైతే దేశానికి వెన్నెముక

ప్రజాశక్తి - ప్రొద్దుటూరు టౌన్

రైతు దేశానికి వెన్నెముక అని, వారి అభ్యున్నతికి అందరూ సహకరించాలని శ్రీచైతన్య ఇంగ్లిష్ మీడియం పాఠశాల ఏజీఎం నాగిరెడ్డి పేర్కొన్నారు. జాతీయ రైతు దినోత్సవం సందర్భంగా మంగళవారం పట్టణ సమీపంలోని శ్రీచైతన్య సీబీఎస్ఈ పాఠశాలలో రైతులను ఘనంగా సన్మానించారు. అనంతరం నాగిరెడ్డి మాట్లాడుతూ రైతులకు సరైన మద్దతు ధర కల్పిం చేందుకు ప్రభుత్వంతోపాటు వ్యాపారులు కూడా సహకరించాలన్నారు. ముఖ్య అతిథులుగా హాజరైన రైతు బాలాంజనేయరెడ్డి మాట్లాడుతూ విద్యార్థులకు వ్యవసాయం పట్ల అవగాహన కల్పించాలని సూచించారు. రానున్న రోజుల్లో పూర్తిగా రోబో టెక్నాలజీ వ్యవసాయం రానుం దన్నారు. వ్యవసాయం చాలా సులభతరం కానుం దని వివరించారు. ఉద్యోగాలనే కాకుండా వ్యవ సాయం పట్ల కూడా పిల్లలు ఆసక్తి చూపాలని కోరారు. ప్రతి ఒక్కరూ ఇళ్ల వద్ద మొక్కలు నాటి, వాటిని పెంచాలన్నారు. తద్వారా స్వచ్ఛమైన గాలి, ఆహ్లాదకరమైన వాతావరణం ఉంటుందని వివరించారు. రైతు బాలాంజనేయరెడ్డిని గౌరవ అతిథి రైతు శివశంకర్ ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో ప్రిన్సిపల్ తమాలి పొద్దర్, డీన్ నవీన్ కుమార్, ఇన్‌ఛార్జి హెచ్‌ఎం స్రవంతి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

అనాథ మృతదేహానికి అంత్యక్రియలు

ప్రజాశక్తి - బ్రహ్మంగారిమఠం

బ్రహ్మంగారిమఠంలో సోమవారం రాత్రి గుర్తుతెలియని వ్యక్తి మృతి చెందాడు. విషయాన్ని మఠం సిబ్బంది మేనేజర్‌కు వివరించగా.. ఆయన వెంటనే పంచాయతీ సెక్రెటరీ వెంకటసుబ్బయ్యకు ఫోన్ ద్వారా సమా చారమిచ్చారు. స్పందించిన వెంకటసుబ్బయ్య పరిశీలించి, తమ సిబ్బందితో మంగళవారం ఉదయం అంత్యక్రియలు నిర్వహించారు.

ఎపి చేనేత కార్మిక సంఘం జిల్లా నూతన కమిటీ సభ్యులు

చేనేత కార్మిక సంఘం జిల్లా నూతన కమిటీ ఎన్నిక

- జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులుగా ఓబులేసు, శివనారాయణ

ప్రజాశక్తి - జమ్మలమడుగు

ఆంధ్రప్రదేశ్ చేనేత కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడిగా డక్కా ఓబులేసు, జిల్లా ప్రధాన కార్యదర్శిగా వీరనాల శివనారాయణ, జిల్లా ఉపాధ్యక్షుడిగా లక్ష్మీనారాయణ, సంజీవరాయుడు, కొండయ్య, రాజేశ్వరి, జిల్లా సహాయ కార్యదర్శిగా పల్ల రాజా ఉమ్మడిశెట్టి జ్యోతి పట్టెం వసంత, బత్తూరు చంటి సభ్యులు అయ్యవారు మోహన్, దేవరశెట్టి వెంకట లచ్చుమ్మ బాల సుబ్రమణ్యం సంజీవ కృష్ణ వెంకటేశ్వర గోవిందు రామలక్ష్మి శ్యామల వెంకటేశును ఎన్నుకున్నారు. జిల్లా ప్రధాన కార్యదర్శి వీరనాల శివనారాయణ మాట్లాడుతూ మహాసభలు జయప్రదానికి సహకరించిన ప్రతి ఒక్కరికీ జిల్లా కమిటీగా ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. తమ మీద నమ్మకంతో నాయకత్వాన్ని ఇచ్చిన రాష్ట్ర నాయకత్వానికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

ధర్నా చేస్తున్న మున్సిపల్ కార్మికులు

కార్మికుల సమస్యలను పరిష్కరించాలి

ప్రజాశక్తి - ప్రొద్దుటూరు

కొంతకాలంగా పరిష్కారం కాని మున్సిపల్ కార్మికుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని సిఐటియు జిల్లా కార్యదర్శి సత్యనారాయణ కోరారు. మున్సిపల్ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ మంగళవారం మున్సిపల్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా సత్య నారాయణ మాట్లాడుతూ కరోనా కార్మికులకు రెండు నెలల పెండింగ్ వేతనాలు చెల్లించాలన్నారు. నగర దీపికలకు నాలుగు నెలల వేతన బకాయిలు చెల్లించాలన్నారు. కోవిడ్ కార్మికులకు జీతాలు పెంచాలన్నారు. ఆప్కాస్‌లో పనిచేస్తూ చనిపోయిన కార్మికుల కుటుంబంలో ఒకరికి ఉద్యోగం కల్పించాలని డిమాండ్ చేశారు. ధర్నాలో మున్సిపల్ కార్మిక సంఘ అధ్యక్షులు చంటి, ప్రధాన కార్యదర్శి సాల్మన్, కోశాధికారి రాఘవేంద్ర, ఉపాధ్యక్షురాలు గురమ్మ, మోహన్, ఓబయ్య, కోవిడ్ యూనియన్ అధ్యక్షులు రాజు, కార్యదర్శి మేరీ, బాబు, కార్మికులు పాల్గొన్నారు.

తహశీల్దార్‌కు వినతిపత్రం ఇస్తున్న ఆప్ సభ్యులు

రేషన్ షాపుల్లో ప్లాస్టిక్ బకెట్లను తొలగించండి

ప్రజాశక్తి - వేంపల్లె

రేషన్ షాపుల్లో ప్లాస్టిక్ బకెట్లు లేకుండా అధికారులు చర్యలు తీసుకోవాలని ఆమ్‌ఆద్మీ పార్టీ జిల్లా కో-ఆర్డినేటర్ రహమతుల్లా, జిల్లా ఉపా ధ్యక్షుడు దాదాపీర్ డిమాండ్ చేశారు. ఆ మేరకు వారు స్థానిక రెవెన్యూ కార్యాలయంలో మంగళవారం తహశీల్దార్ హరినాథ్‌రెడ్డికి వినతిపత్రం అందజేశారు. పట్టణంలోని ప్రతి రేషన్ షాపులో డీలర్ ప్లాస్టిక్ బకెట్లను పెట్టి పేదలకు ఇచ్చే బియ్యాన్ని వాటిలో వేసి తూకం వేస్తున్నట్లు చెప్పారు. బకెట్లను పెట్టి బియ్యం పంపిణీ చేయడంతో ప్రతి కార్డుదారునికి రెండు కిలోల బియ్యం తక్కువ వస్తున్నట్లు తెలిపారు. గతంలో కూడా బియ్యం తూకాల్లో మోసం లేకుండా చేసేందుకు బకెట్లను తొలగించాలని వినతిపత్రాలు ఇచ్చినా, అధికారులు వాటిపై చర్యలు తీసుకోలేదన్నారు. పేదలను మోసం చేయడం మంచిది కాదన్నారు. తూకాల్లో మోసం జరగకుండా డీలర్లులను హెచ్చరిస్తామని తహశీల్దార్ చెప్పారన్నారు. ఆప్ సభ్యులు పీరుబాషా, మహమ్మద్ గౌస్ పాల్గొన్నారు.

అదనపు తరగతి గదులు మంజూరు చేయాలి

ప్రజాశక్తి - ప్రొద్దుటూరు (పుట్టపర్తి సర్కిల్)

మండల పరిధిలోని ఖాదర్‌బాద్ గ్రామంలోని ఉర్దూ ప్రాథమికోన్నత పాఠశాలకు రెండు అదనపు తరగతి గదులు మంజూరు చేయాలని ఎంపిజె రాయలసీమ ఇన్‌ఛార్జి ఎండి అయూబ్ ఖాన్ కోరారు. ఈ సందర్భంగా మంగళవారం ఆయన మాట్లాడుతూ దాదాపు 120 మంది విద్యార్థులున్నారని తెలిపారు. వీరికి రెండు తరగతి గదులు మాత్రమే ఉన్నాయని, ఒక తరగతి గదిలో ఇద్దరు టీచర్లు బోధిస్తున్నారన్నారు. చదువు చెప్పడానికి, విద్యార్థులు వినడానికి అసౌకర్యంగా ఉందన్నారు. కలెక్టర్, డిఇఒ, సంబంధిత మండల విద్యాశాఖ అధికారి స్పందించి అసంపూర్తిగా ఉన్న మరో తరగతి గదిని పూర్తి చేసి ఇవ్వాలన్నారు. కార్యక్రమంలో ఎంపిజె పట్టణ అధ్యక్షులు హుస్సేన్ బాషా, కార్యదర్శి రఫిక్, సభ్యులు ఎస్పీ ముక్తియార్, సాబీర్, ఫరాన్ పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ఎంపిజె రాయలసీమ ఇన్‌ఛార్జి ఎండి అయూబ్ ఖాన్

27న ముద్దనూరు మండల సమావేశం

ముద్దనూరు : ముద్దరూరు మండల సర్వసభ్య సమావేశాన్ని ఈనెల 27న ఎంపిడిఒ కార్యాలయంలో నిర్వహిస్తున్నట్లు ఎంపిడిఒ రాధాకృష్ణవేణి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. తాగు నీరు, విద్య, వైద్యం, పారి శుధ్యం, వ్యవ సాయం, విద్యుత్, పశుపోషణ, ఉపాధి, రోడ్లు వంటి అంశాలపై చర్చిం చనున్నట్లు తెలిపారు. అధికారులు, కార్యదర్శులు, ప్రజాప్రతి నిధులు హాజరుకావాలని కోరారు.

IN THE COURT OF THE ADDL. JUNIOR CIVIL JUDGE, DHARMAVARAM
O.S NO: 70/2020

Between:
Pola Srinivasulu ...Plaintiff
And
Chennamsetty Murali Krishna ...Defendant

NOTICE TO DEFENDANT

To.
Chennamsetty Murali Krishna, S/o C.Krishna Murthy, Business, R/at D.No.14/600, Gopalaswamy Street, YSR Kadapa Dist..
పై నెంబరు కేసులో ప్రతివాది అయిన మీ హాజరు నిమిత్తము 20-01-2026వ తేదీ ఉదయం 10:30 గంటలకు వాయిదా వేసినారు. ఆ రోజు మీరు స్వయంగా గానీ లేక వకీలు ద్వారా గానీ పై కోర్టులో హాజరై ఏమైన ఆక్షేపణలు తెలుపుకొనవలెను. లేని యెడల పై కేసు మీ పరోక్షమున తీర్మానించెదరు.

(By Order of the Court)
P GURUPRASAD
Advocate, Ananthapuramu,
M.P.Subba Rao, D.Abdul Sab,
Advocates, Dharmavaram, Cell:9440018867

IN THE COURT OF THE ADDL. JUNIOR CIVIL JUDGE , DHARMAVARAM
O.S NO: 76/2020

Between:
Pola Rangaiah ...Plaintiff
And
Chennamsetty Murali Krishna ... Defendant

NOTICE TO DEFENDANT

To,
Chennamsetty Murali Krishna,S/o C.Krishna Murthy, Business, R/at D.No. 14/600, Gopalaswamy Street,YSR Kadapa Dist.
పై నెంబరు కేసులో ప్రతివాది అయిన మీ హాజరు నిమిత్తము 10-02-2026వ తేది ఉదయం 10:30 గంటలకు వాయిదా వేసినారు. ఆ రోజు మీరు స్వయంగా గానీ లేక వకీలు ద్వారా గానీ పై కోర్టులో హాజరై ఏమైన ఆక్షేపణలు తెలుపుకొనవలెను. లేని యెడల పై కేసు మీ పరోక్షమున తీర్మానించెదరు.

(By order of the court)
P GURUPRASAD,
Advocate, Ananthapuramu,
M.P.Subba Rao,D.Abdul Sab,
Advocates, Dharmavaram,Cell:9440018867

IN THE COURT OF THE ADDL. JUNIOR CIVIL JUDGE , DHARMAVARAM
O.S NO: 72/2020

Between:
Pola Sujatha ...Plaintiff
And
Chennamsetty Murali Krishna ... Defendant

NOTICE TO DEFENDANT

To,
Chennamsetty Murali Krishna,S/o C.Krishna Murthy, Business,R/at D.No. 14/600, Gopalaswamy Street,YSR Kadapa Dist.
పై నెంబరు కేసులో ప్రతివాది అయిన మీ హాజరు నిమిత్తము 10-02-2026వ తేది ఉదయం 10:30 గంటలకు వాయిదా వేసినారు. ఆ రోజు మీరు స్వయంగా గానీ లేక వకీలు ద్వారా గానీ పై కోర్టులో హాజరై ఏమైన ఆక్షేపణలు తెలుపుకొనవలెను. లేని యెడల పై కేసు మీ పరోక్షమున తీర్మానించెదరు.

(By order of the court)
P GURUPRASAD,
Advocate, Ananthapuramu,
M.P.Subba Rao,D.Abdul Sab,
Advocates, Dharmavaram,Cell:9440018867

IN THE COURT OF THE HONORABLE JUNIOR CIVIL JUDGE, KAMALAPURAM
O.S.No. 84/2024

Muttarasu Ramesh Babu, son of Subbarayudu, aged about 35 years, Hindu, Business, residing at Chilamakur Village, Yerraguntla Mandal, Kadapa District. ...Plaintiff
Vs
Kodathala Pavan Kumar, son of Chandrasekhar, Aged about 37 years, Hindu, working as watchmen, Rushi Residency Apartment, Super Bazaar Road, Proddatur- 516 360, Kadapa District. ...Defendant

SUMMON

పై నెంబరు దావాలోని ప్రతివాది అయిన నీకు దావా సమను తీసుకొనుటకు రాజశ్రీ కోర్టు వారు ఉత్తర్వు చెసివున్నారు. అట్టి ఉత్తర్వు మేరకు నువ్వు గాని నీ వకీలు ద్వారా గాని రాజశ్రీ కోర్టు యెదుట హాజరు ఆగుటకు 08.01.2026వ తేదీన ఉదయం 10.30 గంటలకు వాయిదా వేసివున్నారు. నీకు ఆక్షేపణలు వున్న యెడల తెలుపుకొనవలసినది, లేని యెడల రాజశ్రీ కోర్టు వారు నిన్ను పరోక్షముగా తీర్మానించబడును.
వాయిదా తేది : 08.01.2026
స్థలము : కమలాపురం
B. NARAYANA REDDY,
వాది తరపున న్యాయవాది, Kamalapuram.